
కేటీఆర్‌కు జ్ఞాపిక అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి రాంకిషన్ రెడ్డి

బైంసా రోడ్ షోలో కేటీఆర్ రథానికి దిష్టి తీస్తున్న మహిళలు

బైంసాలో హెలికాప్టర్ దిగి వస్తున్న కేటీఆర్

నిర్మల్‌లోని మంచిర్యాల చౌరస్తా వద్ద నృత్యం చేస్తున్న కళాకారులు

కేటీఆర్ రోడ్ షోకు నీరా'జనం'

నిర్మల్ జిల్లా కేంద్రంలో, బైంసా పట్టణంలో గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నిర్మల్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జి రాంకిషన్ రెడ్డి కేటీఆర్‌కు జ్ఞాపిక అందించారు. బైంసాలో మహిళలు.. కేటీఆర్ రథానికి బూడిద గుమ్మడికాయలతో దిష్టి తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించాలంటే ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు.

బైంసాలోని ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా వద్ద రోడ్ షోలో బీఆర్ఎస్ జెండాలతో వృద్ధుడు

బైంసా రోడ్ షో కు హాజరైన ప్రజలు

తాంసి : కప్పర్ల గ్రామంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు మహేందర్

గుడిహత్నూర్ : సీతాగోంధిలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జైనథ్ : సావాపూర్ ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

జైనథ్(బేల) : మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, నాయకులు

ఉట్నూర్ : కొమ్ముగూడలో కరపత్రాలు ఇస్తున్న జడ్పీటీసీ చారులత

ఊరూరా ప్రచార హోరు

- గడపగడపకూ వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు
- కేసీఆర్ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ..
- ఆదిలాబాద్ ఎంపీగా ఆత్రం సక్కును గెలిపించాలని అభ్యర్థన

తాంసిలో..

తాంసి, మే 9 : తాంసి మండలం కప్పర్ల గ్రామంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, నాయకులు మహేందర్, వెంకటరమణ, ఆనంద్, అండె అశోక్, గంగుల వెంకన్న, ఉత్తం, రజనీకాంత్, చంద్రయ్య, నాగరెడ్డి, రామన్న పాల్గొన్నారు.

తాంసి(భీంపూర్) : గుబిడిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భీంపూర్‌లో..

తాంసి(భీంపూర్), మే 9 : భీంపూర్ మండలంలోని సరిహద్దు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు విజయం ఖాయమే అయినా భారీ మెజార్టీకి అన్ని వర్గాలు ఆలోచించాలని భీంపూర్ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ కోరారు. కరంజి-గుబ్‌డీ వరకు రోడ్డు మంజూరు చేసింది కేసీఆర్ సర్కారేనని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్పుల ప్రతాప్ యాదవ్, నాయకులు నాగయ్య, జీ నరేందర్, కపిల్ యాదవ్, దత్తు, ప్రవీణ్, కల్చాప్ యాదవ్, గంగారాం పాల్గొన్నారు.

జైనథ్‌లో..

జైనథ్, మే 9 : జైనథ్ మండలం ఆకుర్ల, సావాపూర్ గ్రామాల్లో ఎంపీపీ మార్సెట్టి గోవర్ధన్.. నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్‌లో తెలంగాణ గళాన్ని వినిపించాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ సునిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బేలలో..

జైనథ్(బేల), మే 9 : బేల మండలంలోని హస్నాపూర్, కరోని, పోహర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, నాయకులు గంభీర్ ఠాక్రే, దేవన్న, సతీశ్ పవార్, తేజరావ్, గొడం సునిల్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌లో..

ఉట్నూర్, మే 9 : మండలంలోని కొమ్ముగూడ గ్రామంలో జడ్పీటీసీ చారులత నాయకులతో కలిసి ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిన తీరును వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, రామగిరి వాసు, సలీం, విజయ్, నాయకులు సాడిగె రాజ్‌కుమార్, సొకత్, లతీఫ్, దినేశ్, గౌస్, జావీద్, రాములు, సుమన్, చంద్రయ్య, అతిక్ తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, మే 9 : మండలంలోని శ్యాంపూర్, సుంగుగూడ, చింతకర్ర, శివగూడ, పెందూర్‌గూడ, గోట్టి గ్రామాల్లో నాయకులతో కలిసి ఎంపీపీ


ఉట్నూర్ రూరల్ : నాయకుల ప్రచారం..

పంద్ర జైవంత్‌రావు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అలాగే శ్యాంనాయక్ తండాలో జడ్జీటీసీ చారులత, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరాం జాదవ్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సలీం, జిల్లా నాయకుడు కొమ్ము రవి తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్ : మండల కేంద్రంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతూన్న భూక్యా జాను బాయి

అలాగే హస్నాపూర్‌లో నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇక్కడ గ్రామాధ్యక్షుడు ఎస్‌కే రవూఫ్, జాదవ్ అజయ్, వసంత్, న్యాను, సుభాష్, రామేశ్వర్, చాంద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు. నర్సాపూర్, రామ్‌గూడ, గొట్టిపటార్ గ్రామాల్లో కరపత్రాలు పంచూతూ నాయకులు ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు రషీద్, మాజీ మండలాధ్యక్షుడు సింగారే భారత్, కాటం రమేశ్, ముజీబ్, కేంద్రె రమేశ్, పాండురంగ్, సన్నీ, భారత్ పవార్, ధన్‌రాజ్, కన్నయ్య, అశోక్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

కుంటాలలో..

కుంటాల, మే 9 : ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు మద్దతుగా కుంటాల మండలంలోని విట్టాపూర్, పెంచికల్‌పాడ్‌లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ పదేళ్ల పాలన, సంక్షేమ పథకాలను ఓటర్లకు గుర్తుచేశారు. మండల కన్వీనర్ పడకంటి దత్తు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పెంటవార్ దశరథ్, జాగృతి మండలాధ్యక్షుడు బోగ లక్ష్మణ్, సంతోష్ మహారాజ్ ఉన్నారు.

పెంబిలో..

పెంబి, మే 9 : పెంబి మండలంలోని మారుమూల గరిజన దొందారి, వస్పల్లి, చాకిరేవు గ్రామాలోల బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరిగి, కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, గాండ్ల శంకర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, మే 9 : ఖానాపూర్ పట్టణంలోని పలు కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అబద్దాల హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కారు గుర్తుకు ఓటు వేసి, ఆదిలాబాద్ ఎంపీగా ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఖలీల్, నాయకులు రామునాయక్, నారాయణ, గౌరి కర్ రాజు, చింటు, సుమన్, మురళి, మెహ్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, మే 9 : దస్తురాబాద్ మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ మండల ఇన్‌చార్జి భూక్యా జాను బాయి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలకు కూల్‌డ్రింక్స్ పంపిణీ చేశారు. పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను, అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, మండలాధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి అర్గుల రాజనర్సయ్య, నాయకులు ఒడిసే మాణిక్ రావు, బొమ్మెన గోపి, ఎండపెల్లి గంగన్న, కమాలాకర్, రామన్న, దాసరి సుధాకర్, దుర్గం రాజలింగం, దుర్గం శంకర్, చిరంజీవి, మర్రిపెల్లి విజయ్, అప్పని రాజు, రామకృష్ణ, అల్తాటి రాజేందర్, రామన్న, కొమురెల్లి, చెవుల మద్ది నర్సయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే రేవోజిపేటలో నాయకులు ప్రచారం చేశారు. ఇక్కడ నాయకులు గడ్డం కుమార్, కిషోర్, శ్రీశైలం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కడెంలో..

కడెం, మే 9 : ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్‌లో నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపునకు కృషిచేయాలని ఓట్లు అభ్యర్థించారు. పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కానూరి సతీశ్, వైస్ ఎంపీపీ కట్టా శ్యాంసుందర్, నాయకులు పాల్గొన్నారు.

బోథ్‌లో..

బోథ్, మే 9 : బోథ్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు గుర్తుచేశారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇచ్చోడ : మాట్లాతున్న మండల కన్వీనర్ కృష్ణారెడ్డి

ఇచ్చోడలో..

ఇచ్చోడ, మే 9 : ఇచ్చోడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాడు రైతుల కోసం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడ్గె సుభాష్, పాండురంగ్, గణేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీతాగోంధిలో..

గుడిహత్నూర్, మే 9 : గుడిహత్నూర్ మండలంలోని సీతాగోంది గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి, ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కెంద్రె న్యాను, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జీ తిరుమల్‌గౌడ్, నాయకులు సర్పే సోంబాయి, జాదవ్ రమేశ్, బీ నారాయణ, కేంద్రె వెంకట్‌రావ్, బేర దేవన్న, సంతోష్ గౌడ్, పాటిల్ రాందాస్, జాదవ్ భీంరావ్, మాధవ్ తెలంగె, కెంద్రే వెంకట్‌రావ్, ఖలీల్, భూమన్న, సదానంద్, శ్రీనివాస్‌గౌడ్, గోకుల్, గంగన్న, అలీం తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్ : ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సారంగాపూర్‌లో..

సారంగాపూర్, ఏప్రిల్ 9 : సారంగాపూర్ మండలం అడెల్లిలోని ఊర చెరువులో ఉపాధి కూలీలను మాజీ సర్పంచ్ దేవి శంకర్, నాయకులు ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నదని, గమనించాలని సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇందులో అడెల్లి పోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నార్నూర్‌లో..

నార్నూర్, మే 9 : నార్నూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ.. ఆత్రం సక్కును భారీ మెజార్టీ తో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడే సురేశ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షు డు ఉర్వేత రూప్‌దేవ్, మండలాధ్యక్షుడు మెస్రం హ న్మంత్‌రావ్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేశ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాశీం, పట్టణాధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్, ఉపాధ్యక్షుడు రాథోడ్ శివాజీ తదితరులున్నారు.

కుంటాల : కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పెంబి : కరపత్రాలు పంచుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఖానాపూర్‌లో..

కడెం: నచ్చన్ ఎల్లాపూర్‌లో..

బోథ్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

నిర్మల్ టౌన్, మే 9 : ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు నిర్మల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో గురువారం ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ఏర్పాట్లపై విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 7,37,416 ఓటర్లు ఉన్నట్లు, మొత్తంగా 926 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వంద శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మొత్తం 149 సమస్యాత్మక, నక్సల్స్ ప్రభావిత, వల్నరబుల్ కేంద్రాలను గుర్తించామన్నారు. ఇక్కడ అదనపు పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఇప్పటికే 97.81 శాతం ఓటరు స్లిప్‌ల పంపిణీ పూర్తయిందన్నారు. మే 11వ తేదీ సాయంత్రం 6 గంటలకు రాజకీయ పార్టీల ప్రచారం ముగుస్తుందని, ఈ సమయం తర్వాత ఏ ప్రచారాలు చేసినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎంసీఎంసీ అనుమతులతోనే మీడియా ఛానళ్లు, వార్తా పత్రికల్లో ప్రకటనలు ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీపీఆర్వో విష్ణు వర్ధన్, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సందడి షురూ..

నిర్మల్ అర్బన్, మే 9 : నిర్మల్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్‌కు కావాల్సిన సామగ్రిని అధికారులు సిద్ధం చేస్తున్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలకు పంపించే స్టేషనరీ, ఇతర సామగ్రిని పోలింగ్ కేంద్రాల వారీగా ఏర్పాటు చేస్తున్నారు.

కేటీఆర్ రోడ్ షోకు తరలిన గులాబీ దళం

కుభీర్ : డోడర్న తండా నుంచి తరలుతున్న నాయకులు, కార్యకర్తలు

నర్సాపూర్(జీ) : కేటీఆర్ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కుభీర్, మే 9 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో కు కుభీర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుంచి గురువారం సాయంత్రం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ముందుగా కుభీర్‌లోని వెటర్నరీ హాస్పిటల్ ఎదుట వివిధ వాహనాలు, ఆటోలు, జీప్‌ల్లో పార్టీ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, వైస్ ఎంపీపీ మోహియొద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ రేకుల గంగాచరణ్, నిగ్వ ఎంపీటీసీ దొంతుల దేవిదాస్, గడ్డం సంజీవ్, దత్తురాం కాక, డాక్టర్ పోశెట్టి, పల్సి రాజన్న, మాజీ సర్పంచ్ గోరేకర్ బాబు వెళ్లారు.

నర్సాపూర్(జీ), మే 9 : నిర్మల్ జిల్లా కేంద్రంలో కేటీఆర్ రోడ్ షో కు మండల కేంద్రం నుంచి నాయకులు తరలివెళ్లారు. అంజనీ తండా నుంచి సుమారు 60 మంది యువకులు వెళ్లారు. మండల యూత్ ప్రెసిడెంట్ జాదవ్ శ్రీనివాస్, మండలాధ్యక్షుడు తొడిశెట్టి సుధన్, అజయ్ కుమార్, అంబర్‌సింగ్, గంగారాం, జాదవ్ కైలాస్, సురేశ్ సుధన్, మంగళ్ ఉన్నారు.

ఈదురు గాలుల వాన

సారంగాపూర్, మే 9 : మండలంలోని తాండ్ర(జీ) శివారులో వైకుంఠపూర్-నిర్మల్ వెళ్లే రహదారిలో గురు వారం ఈదురుగాలులకు చెట్లు విరిగిపడ్డాయి. వైకుంఠ పూర్, తిమ్మాపూర్, గొల్లమాడ గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

బోథ్, మే 9 : బోథ్ మండలంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన తేలిక పాటి వర్షం కురిసింది. చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. మామిడి, నువ్వు పంట నేలవాలింది. విద్యుత్ సరఫరాకు కొద్ది సేపు అంతరాయం ఏర్పడింది. ప్రజలు ఇబ్బందులుపడ్డారు.

విధులు సక్రమంగా నిర్వర్తించాలి

ఎదులాపురం, మే 9 : పార్లమెంట్ ఎలక్షన్(ఈ నెల 13న) రోజున వెబ్‌కాస్టింగ్, కమ్యునికేషన్ కంట్రోల్ రూమ్, తదితర సిబ్బంది విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదిలాబాద్ జిల్లా ఎనికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా సూచించారు. కలెక్టరేట్‌లో గురువారం వెబ్‌కాస్టింగ్, కమ్యునికేషన్ కంట్రోల్ రూమ్, తదితర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మాక్‌పోల్ ఉదయం 5:30 గంటలకు ప్రారంభించి 6:30 గంటల్లోగా పూర్తి చేయాలన్నారు. అందుకు సంబంధించి అన్ని పోలింగ్ కేంద్రాల్లో మాక్‌పోల్ గురించి తెలుసుకోవాలని సూచించారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు తెలయజేయాలని, షాడో పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పరిశీలించి, అధికారికి తెలపాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్, రెవెన్యు సిబ్బంది తదితరులున్నారు.

48 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలి..

ఎన్నికలకు 48 గంటల ముందుగానే ప్రచారం, తదితర అన్ని కార్యకలాపాలు నిలిపివేయాలని కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, ఒక రోజు ముందు ప్రింట్ మీడియాలో ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని వివరించారు. నార్నూర్, గాదిగూడ మండలాల్లో పోలింగ్ ముగిసే వరకు మే 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు.., మిగిలిన జిల్లాలో మే 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ సీఆర్పీసీ అమలులో ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత : ఎస్పీ

నిర్మల్ అర్బన్, మే 9 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్య లు తీసుకుంటామని నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల అన్నారు. పోలీసు కార్యాలయంలో గురువారం పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పోలింగ్ విధులపై అధికారులు, సిబ్బందికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే దగ్గర్లోని పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ సూర్యనారాయణ, నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి, సీఐలు, ఎస్ఐలతో పాటు, రూట్ మొబైల్స్ ఇన్‌చార్జి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీపీఎంపై చర్యలు తీసుకోండి

పెంబి, మే 9 : పింఛన్ పంపిణీలో జాప్యం చేస్తున్న మందపల్లి బీపీఎం చంద్రశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని వృద్ధులు, వికలాంగులు కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే.. మందపల్లి తన సొంత గ్రామం కావడంతో చంద్రశేఖర్.. కిరాణా దుకాణం నడుపుతూ బీపీఎంగా విధు లు నిర్వర్తిస్తున్నాడు. కాగా, 5 కిలోమీటర్ల దూ రంలో ఉన్న నాగాపూర్ వెళ్లి పింఛన్ ఇవ్వడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. అయితే వికాలాంగులకు రూ.4,016, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు రూ.2016 పింఛన్ ఉం డగా, రూ.16తో కిరాణా దుకాణంలో ఏదో వస్తువు కొనాల్సిందే అంటున్నాడని బాధప డుతున్నారు. గురువారం నాగాపూర్ గ్రామానికి చెందిన వికాలాంగుడు బోసు మైసయ్య.. చంద్రశేఖర్ వద్దకు వచ్చి పింఛన్ ఇవ్వాలని కోరగా, మందపల్లి పోస్టాఫీసుకు వస్తేనే ఇస్తానని చెప్పాడు. దీంతో కష్టంగా అక్కడికి వచ్చి పింఛన్ తీసుకున్నాడు. అయితే రూ.4 వేలు మాత్రమే ఇచ్చిన చంద్రశేఖర్.. మిగతా రూ.16తో సబ్బులు అందజేశాడు. ఈ విషయాలపై ఎస్‌పీఎంను వివరణ కోరగా, బీపీఎంపై ఇప్పటి వరకు ఎలాంటి ఆరోపణలు తమ దృష్టికి రాలేదని తెలిపారు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, విచారణ చేపట్టి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.